సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 70 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 01.07.2025



## 'విరోధి'ని క్రమంలో అమ్మవారు

వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు సోమవారం 5వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి 'విరోధిని'గాను షోడశీ క్రమాన్ని అనుసరించి 'వహ్నివాసిని'గాను ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అలంకరించి, పూజారాధనలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి వసతి, ప్రసాద వితరణలను ఆలయ ఈఓ శేషు భారతి, ఆలయ సిబ్బంది, ధర్మకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

- మన చౌరాస్తా, వరంగల్

## దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

- భూభారతి అప్లికేషన్లపై స్పెషల్ ఫోకస్ పెట్టండి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

3లో



wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way



## జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి

4లో

# జనగామ బ్యూటీఫికేషన్‌పై ఫోకస్




**జనగామ, మన చౌరాస్తా :** అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మున్సిపల్ అధికారులతో కలిసి జనగామ మున్సిపాలిటీ నోటిఫికేషన్ పనులను పర్యవేక్షించారు. బస్టాండ్ వద్ద హనుమకొండ రోడ్డులో ఏర్పాటు చేయనున్న సూర్య నమస్కారం స్టాట్యూ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం పాలకుర్తి సోమేశ్వర స్వామి కళ్యాణ మండపంలో చేపడుతున్న పనులను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులుగా ఆదేశించారు. అనంతరం ముక్త్ భారత్ కార్యక్రమం కింద లింగాఘణపురం మండల పీహెచ్‌సీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మందులను నిలవలను పరిశీలించి ప్రజలకు అవసరమయ్యే మందులను ముందస్తుగా నిల్వ ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ఏఈ మహిపాల్ యాదవ్, వైద్య అధికారులు ఉన్నారు.





# ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పని సరి


## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్







జనగామ, మన చౌరాస్తా : ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తి మిగులుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. కలెక్టరేట్ ఏవో మన్సూర్, డీటీవో నరసింహారెడ్డి, వాచ్మెన్ సోమయ్య పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరికీ ఒక కీలకమైన మలుపు అని, ఉద్యోగ జీవితం ఒక మధురానుభూతి అన్నారు. ఇన్ని రోజులు సేవలను అందించి ఈ రోజుతో వీరి సేవలు ముగియడం బాధాకరమైన సందర్భం అయినప్పటికీ విధి నిర్వహణలో ఉండే ఎన్నో బాధ్యతలు, ఒత్తిడి వల్ల ఉద్యోగులకు కుటుంబ సభ్యులతో గడపడం వీలు ఉండదని, ఇక ఈ పదవీ విరమణ తరువాత ఆనందంగా కుటుంబ సభ్యులతో గడపాలని కోరుతున్నానని తెలిపారు. బాధ్యతయుతం గా పని చేసిన ఉద్యోగులను ఎప్పటికి మర్చిపోలేమని, వారి పట్ల గౌరవం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఏవో, డీటీవో, వాచ్‌మెన్ పని తీరు, వ్యవహార శైలి గురించి కలెక్టర్ వివరిస్తూ వారిని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారితో ఉన్న సన్నిహిత్యాన్ని, అనుభవాలను పంచుకున్నారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ హయంలోనే రాష్ట్రం సస్యశ్యామలం

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర సస్యశ్యామలంగా ఉందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం బచ్చన్నపేటకు చెందిన జర్నలిస్టులు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వానికి రాష్ట్ర రైతులపై ఎలాంటి ప్రేమ లేదన్నారు. ప్రభుత్వంతో కొట్లాడి గోదావరి జలాలతో త్వరలో జనగామ నియోజక వర్గంలోని అన్ని చెరువులు, కుంటలు, నింపుతామని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు చెరువులు, కుంటలు నింపడంతో రైతులకు సంబంధించి బోర్లు, బావులు భూగర్భ జలాలు పెరిగి రెండు పంటలు పండించారని అప్పుడే రైతన్నలు సంతోషంగా ఉండేవారన్నారు. కానీ నేడు కాంగ్రెస్ హయాంలో రెండేళ్లు కావస్తున్న నింపడం లేదని, ముఖ్యంగా అధికారులకు చెరువులు నింపాలన్న చిత్తశుద్ధి లేదన్నారు. ఈ విషయంపై తాను ప్రభుత్వంలోని మంత్రులు, అధికారులతో మాట్లాడాడని చెప్పారు. కాగా, పల్లాను పరామర్శించిన వారిలో జర్నలిస్టులు పోచంపల్లి రజిత శ్రీనివాస్, తేలుకంటి మురళి, మూషినీ వీరాగౌడ్, జంగిలి భిక్షపతి, మ్యాకల శ్రీనివాస్ రెడ్డి, మల్యాల బాల్ నర్సయ్య, గంట తిరుమల్ రెడ్డి, రెడ్డబోయిన హరికుమార్, కోనేటి స్వామి, పంబాల మల్లేష్, వనమైన వెంకటేష్ ఉన్నారు.



# సోమయ్య సేవల అభినందనీయం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన పొత్కనూరి సోమయ్య సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సోమయ్య ఉద్యోగ విరణ సన్మాన సభ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య, విజయమ్మ దంపతులను కమిషనర్‌తో పాటు పలువురు సిబ్బంది పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగికి విరమణ తప్పతదని, సోమయ్య తన శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ మహిపాల్, మేనేజర్ రాములు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపయ్య, మున్సిపల్ సిబ్బంది పులి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు రోజు సోమయ్య కుమారులు సందీప్, జీవన్‌సాయి, కుమార్తెలు ఉదయరేఖ, భార్గవి తండ్రి ఉద్యోగ విరమణ



సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమయ్య బంధు మిత్రులతో పాటు హెచ్‌ఎఫ్ఎస్ గ్రూప్, పరపతి సంఘం సభ్యులు పాల్గొని ఆయనను అభినందించారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్‌జేడీ

లింగాలఘణపురం, మన చౌరాస్తా : జిల్లాలలోని లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు జనగామ మండలం చౌడారంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని పాఠశాల విద్యా రీజినల్ జాయింట్ డైరక్టర్ విజయ లక్ష్మీ, జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్నతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులలో బోధన జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. బోధనలో కృత్యాల వినియోగం జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు



బోధనలో భాగస్వామ్యం అయినప్పుడే మాత్రమే మనం ఆశించిన అభ్యసన సామర్థ్యాలు సాధిస్తామని ఉపాధ్యాయులకు సూచించారు.

అనంతరం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా.. అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ప్రణాళిక ప్రకారం చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకోవాలి అని సూచించారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి విష్ణు మూర్తి , సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, సమ్మక్క, రాణి తదితరులు పాల్గొన్నారు.





# దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

**భూభారతిపై అత్యంత ప్రాధాన్యం**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ, మన చౌరాస్తా : భూభారతి పోర్టల్‌లో సమస్యలను పరిష్కరించేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరతగతిన పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. రెవెన్యూకు సంబంధించిన వివిధ అంశాలపైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవో, తహసీల్దార్‌లతో కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును నిషితంగా పరిశీలించి... సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దరఖాస్తులను పరిష్కరించే క్రమంలో టెక్నికల్ లేక ఇతర సమస్య ఎదురైతే రాష్ట్రస్థాయి నుంచి వెను వెంటనే సహకరించేందుకు టీం సిద్ధంగా ఉందన్నారు. ఏదైనా దరఖాస్తులకు సర్వే అవసరమైతే మండలాల వారీగా సపరేట్ గా పెట్టుకోవాలని.. ల్యాండ్ అండ్ సర్వే



డిపార్ట్ మెంట్ వారి ద్వారా వాటికి సర్వే నిర్వహిస్తామన్నారు. జాతీయ సాంఘిక కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తులకు సంబంధించి తొందరగా వెంటనే విచారణ చేసి ప్రతిపాదనలని పంపించాలన్నారు. సీఎం ప్రజావాణి కి ప్రాధాన్యత ఇవ్వాలని, మండల స్థాయిలోనే సమస్యలను తొందరగా పరిష్కరిస్తే జిల్లా స్థాయిలో జరిగే గ్రీవెన్స్ కు తక్కువ మంది వచ్చే అవకాశం ఉంటుందన్నారు. తహసీల్దార్ స్థాయిలో జారీ చేసే కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్లను నిర్దేశిత గడువు లోగా ఇవ్వాలన్నారు. ముఖ్యంగా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లను త్వరగా జారీ చేయాలన్నారు.

# ప్రభుత్వ పథకాలు.. పక్కాగా అమలు

**అధికారులు నిరంతర**

**పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశాలు**

జనగామ, మన చౌరాస్తా : అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరేంత వరకు.. అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా ప్రజల నుంచి కలెక్టర్ వినతులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖ వారికి అందజేస్తూ త్వరితగతిన ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి పరిష్కరించాలన్నారు. గ్రీవన్స్‌కి మొత్తం 59 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. గ్రీవెన్స్ అనంతరం వివిధ అంశాలపై అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ..

మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయి లబ్ధిదారులకు నగదు జమ అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం





ముగిసేంత వరకు పర్యవేక్షణ నిరంతర ప్రకీయగా జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాత్రమే ఇసుక ఉచితంగా రవాణా జరిగేలా తహసీల్దార్లు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. ఫీవర్ సర్వేను ప్రారంభించాలని, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా డీపీవో, డీఎంహెచ్‌వో, మున్సిపల్ కమిషనర్ సమన్వయంగా పనిచేయాలన్నారు. మన జిల్లా మన నీరులో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వారి పరిధిలో గల మండల, గ్రామ స్థాయిలోని అన్ని కార్యాలయాల్లో తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించాలన్నారు. జులై 15లోగా 5000 నిర్మాణాలు పూర్తి కావాలన్నారు. తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించే విధానం పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టరేట్ లో మన జిల్లా మన నీరులో భాగంగా తక్కువ ఖర్చుతో మొట్ట మొదటిగా నిర్మించిన ఇంకుడు గుంతను అన్ని శాఖల అధికారులకు చూపించి నిర్మాణ తీరును, ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డివోలు, డీఆర్‌డీఏ పీడీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## మాస్టర్ రవి సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** కిక్ బాక్సింగ్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా మాస్టర్ కొయ్యడ రవి ఎన్నికయ్యారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2025 ప్రోగ్రామ్‌లో రవి ఎన్నికను తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ రామాంజనేయులు ప్రకటించారు. ఈ సందర్భంగా జనగామ పట్టణంలో సంజయ్ నగర్‌లోని జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొయ్యడ రవి శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు తదితరులు ఉన్నారు.



## కొత్త చట్టాలతో లాభం లేదు : ఐలు

**జనగామ, మన చౌరాస్తా :** దేశంలో నూతన చట్టాల వల్ల సామాన్య ప్రజలకే కాదు.. దేశ ప్రజలవ్వరికి కూడా సత్వర న్యాయం అందడం లేదని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. పార్థసారథి అన్నారు. ఐలు జనగామ జిల్లా సమావేశం సోమవారం జనగామ జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న అడ్వకేట్ గాజుల రవీందర్ ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. పార్థసారథితో పాటు జాతీయ కౌన్సిల్ నంబర్ ఎదునూతల శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ దేశంలో నూతన చట్టాల వల్ల సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందడం లేదన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని విమర్శించారు. మరోవైపు కొత్త లేబర్ చట్టాలు తీసుకొచ్చి 8 గంటల పనిని 12గంటలకు పెంచి ఉద్యోగులను, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఐలుగా నూతన చట్టాల సవరణ, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్, ఇన్సూరెన్స్, ఇంటి స్థలాలు తదితర సమస్యల పరిష్కారం కోసం పోరాటమే కాదు, యువ న్యాయవాదులకు చట్టాలపై శిక్షణ తరగతులు నిర్వహించి, న్యాయవాది వృత్తిలో న్యాయవాదులు రాణించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఐలు జనగామ జిల్లా కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ జిల్లా కన్వీనర్‌గా గాజుల రవీందర్, కోకన్వినర్‌గా మహేశ్వరం బద్రీనాథ్, గద్దల అమృత రావు, వట్టేపు వినయ్ కుమార్, అడ్వకేట్ ప్రింట్, ఎలక్ట్రానిక్ & సోషల్ మీడియా ఇంచార్జి బిట్ల గణేష్, కమిటీ సభ్యులు బాలబోయిన సంపత్, చాగంటి శ్రీనివాస్, గుగులోతు శ్రీనివాస్ నాయక్, ఠాగూర్ ప్రసాద్, సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# వెంకటేశ్వరరెడ్డికి ఘన సన్మానం

నల్లగొండ, మన చౌరాస్తా : పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో బండా వెంకటేశ్వర రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ తిరుపతయ్య అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ శాఖలో 41 సంవత్సరాలు సేవ చేసి డిప్యూటీ ఈఈగా పదవి విరమణ పొందిన వెంకటేశ్వర రెడ్డి సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ కాలంగా పంచాయతీరాజ్ శాఖలో ఎలాంటి మచ్చ లేకుండా ఎందరో మన్ననలు పొందిన వెంకటేశ్వర రెడ్డి సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం వెంకటేశ్వర రెడ్డి, విజిత దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ ఈ రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ ఎస్ ఈ దయాకర్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ ఈఈ తేరా భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు దీపక్ వినోద్, రఘుపతి, గిరిధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, జిల్లా పరిషత్ మినిస్ట్రీస్ ఉద్యోగుల సంఘం నాయకులు సత్యనారాయణ రెడ్డి, రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ

# చట్టాన్ని రూపొందించాలి

- పత్రికల ఎంప్యానల్ మెంట్ వెంటనే చేపట్టాలి
- తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్
- హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక



హనుమకొండ, మన చౌరాస్తా : ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలలో నాలుగవ స్తంభం లాంటి జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దాడులు పునరావృతం అవుతున్నాయని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడుల నిరోధానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించే అమలు చేయడం వల్ల దాడులను నివారించవచ్చునని సూచించారు. ప్రభుత్వం ఎప్పటి కప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు, చానల్స్ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎం ప్యానల్ ఎంపానెల్ మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తి గత ప్రయోజనాలకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు. అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### హన్మకొండ జిల్లా కమిటీ..

జిల్లా అధ్యక్షుడిగా ముత్తొజు రాము, ప్రధాన కార్యదర్శిగా దొరి హరికృష్ణ , కోశాధికారిగా గణపనేని చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా పబ్బు రాజ్ కుమార్, ఆర్. అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులు దాడి బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంద సదానందం, బెల్లంపల్లి చరణ్, ఈసీ మెంబర్లుగా గోక శ్రవణ్, పొన్నాల సురేష్ ఎన్నికయ్యారు.

# మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీసు



అసిఫాబాద్, మన చౌరాస్తా : జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 2025 జూలై 9న చేపట్టనున్న సారంత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును దహెగాం మెడికల్ ఆఫీసర్ అశ్వినికి ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆసిఫాబాద్ జిల్లా ఉద్యోగులు సోమవారం రోజున అందజేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మధుకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, 8 గంటల పని దినలు అమలు చేయాలని, నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 2వ ఏఎన్ఎంలు జ్యోతి , బేబీ, లక్ష్మి, సత్యవని, అనిత, శాంత తదితరులు పాల్గొన్నారు.



## పరపతి సంఘాలతో

# ఆర్థిక అభివృద్ధి

**పాపన్న గౌడ్ పరపతి సంఘం చీఫ్ అడ్వైజర్ కొండ నరేందర్ గౌడ్**

**హనుమకొండ, మన చౌరాస్తా :** నేటి రోజుల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి పరపతి సంఘాల ఎంతో మేలు చేస్తాయని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరపతి సంఘం చీఫ్ అడ్వైజర్ కొండ నరేందర్ గౌడ్ తెలిపారు. సోమవారం హనుమకొండలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరపతి సంఘం 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ పరపతి సంఘాలు సభ్యుల వ్యక్తిగత నమ్మకంతో ఎటువంటి గ్యారెంటీ లేకుండా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. రుణాలు తీసుకున్న వారు గడువు ప్రకారం చెల్లిస్తే పరపతి సంఘాలు ఆర్థికంగా మరింత బలపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పరపతి సంఘం అధ్యక్షుడు అంబాల సూర్యనారాయణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా సంఘం కొనసాగుతుందని, ప్రస్తుతం ఇందులో 219 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ సంఘంలో ఒక కోటి 30 లక్షలు ఉన్నాయని చెప్పారు. ఈ సంఘంతో పాటు కౌండిన్య మ్యూచువల్ ఏడెడ్ కోపరేటివ్ సొసైటీ 2016 లో స్థాపించామని చెప్పారు. ఈ రెండు సంఘాలలో దాదాపు 479 మంది సభ్యులు ఉన్నారని, వారి సహకారంతో సంఘం ముందు కెళుతుందని చెప్పారు. సంఘం సభ్యుల సంక్షేమంతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ సంఘం కృషి చేస్తుందని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘంలో 219 సభ్యులు, కౌండిన్య మ్యూచువల్ ఏడెడ్ సొసైటీలో 260 మంది ఉన్నారని చెప్పారు. సంఘం సభ్యులకు అండగా ఉండాలనే ధృడ సంకల్పంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. సంఘం కోశాధికారి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రుణం తీసుకున్న సభ్యులు క్రమంగా చెల్లిస్తే సంఘం మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అనంతరం సంఘాల ఆదాయ వ్యయ వివరాలను వెల్లడించారు. సంఘాల ఫౌండర్ బత్తిని రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో 15 సంవత్సరాల క్రితం ఈ సంఘాలు ప్రారంభించామని తెలిపారు. దాదాపు రెండున్నర కోట్లతో సంఘాల కార్యకలాపాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల మధుసూదన్, కంకటి సాగర్, బూడిద ప్రభాకర్, కోల ప్రతాప్, మోడం రఘు, నాయుడు సురేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.